# రైలు పెట్టెలో.......?

*  రచన: పిల్లా సుబ్బారావు  *

రఘునాధరావు ఒక గుమాస్తా. కాగితాలు మధ్య కూర్చొని రాస్తున్నాడు... తల వేడెక్కిపోతోంది. కలం కదలడంలేదు—మన సంతా యింటిమీదవుంది?

''ఏమండీ! పిల్లాడికి పాలడబ్బా అయిపోయింది'' అన్న భార్యమాటలు జ్ఞప్తికి వచ్చాయి. పిల్లాడికి పాలడబ్బా కావాలి...! డబ్బు కావాలి...ఎవరిదగ్గరో ముష్టిఎత్తాలి!

''నాన్నా! ఇవ్వాళనుంచి నేను ఇంట్లో కూర్చోవచ్చు...! 'జీతం' కట్టలేదని తగిలేశారు...!'' అన్నాడు పెద్దవాడు. వాడికి జీతంకట్టాలి!!

''నాన్నా! పంతులమ్మ దసరాకట్నం యివ్వలేదని, ఇప్పుడిస్తే పైక్లాసుకి పంపుతుందిట; లేకుంటే పరీక్షతప్పిస్తుందిట...! దసరా కట్నం యివ్వవూ...?...'' చిన్నపిల్లకి దసరా కట్నం యివ్వాలి!!!

''నాన్నగారూ! ఎన్నాళ్లీయింట్లో వుండడం? లోకు నోటికొచ్చినట్టూ కూస్తోంది! ఆ 'బాకీ' కట్నంకూడా యిచ్చేస్తే, నేను ఆయన దగ్గరకుపోతే, మీకు సగంబరువు తీరుతుంది కదూ!''— పెద్దపిల్ల అన్నమాట నిజమే...? నిజమేగావాలి! పెళ్ళి అయ్యేవరకూ తల్లి ప్రాణం తీసింది. పెళ్ళిచేసినతర్వాత 'ఈ దరిద్రం కట్నాలబాధ...!

పెళ్లిగాకపోతే అవలేదనే ఒక్కటేబాధ! కాని యిప్పుడు రెండుబాధలు! కాపురంవెళ్ళలేదనీ, కట్నం యివ్వాలనీ, ఆపైన లోకంచేత తిట్లూ...!

అప్పుయిచ్చిన నరసయ్య దావాపడేశాడు! ఇల్లు వేలాంవేస్తారు గామోసు! ''ఏమయ్యా ఏమిటలా ఆలోచిస్తూ కూర్చున్నావ్?'' అన్నాడు కసిరికొట్టినట్టు ప్రక్క గుమాస్తా. తిరిగి రాయడం మొదలెట్టాడు.

''ఇదేమిటయ్యా ఈ లెఖ్ఖ? తప్పు కూడికలూ నువ్వూనూ! ఏం ఉద్యోగం వదులుకోవాలనివుందా?'' అని విసుక్కున్నాడు మేనేజరు.

టంగ్...టంగ్...మని తొమ్మిదిగంటలు కొట్టింది. రఘునాధరావులేచి బయటికిబయలుదేరాడు. ఇంటికా? నరకం! త్రిశంకుస్వర్గం!! రఘునాధరావు వునక్కితిరిగి, స్టేషన్‌వైపు బయలుదేరాడు.

మద్రాసు మెయిల్ బయలుదేరడానికి సిద్ధంగావుంది. రఘునాధరావు బండినడుస్తూ వుండగా ఓ పెట్టెలో యెక్కాడు.

పెట్టెఅంతా ఖాళీగావుందే! అవును అది సెకండుక్లాస్ పెట్టె! ఆపెట్టెలో ఒక్కయువతి తప్ప మరెవ్వరూ లేరు!

ఈ ధనవంతులకు ఎంతధైర్యం? 'ఆ యువతి వంటినిండా నగలే! ఒక్కర్తే రాత్రి బయలుదేరింది'

రఘునాధరావు కూర్చున్నాడు. రైలు వేగంగా పోతోంది. ఆ యువతి ముఖంమీద నుంచి నవలతీసి, గుర్తుకోసం పేజీ మడిచి అక్కడపెట్టి, దొడ్లోకి వెళ్ళింది:

రఘునాధరావుకేదో ఆశ పుట్టుకొచ్చింది! నిరాశ! ఆమె సామానేవీలేదు. ఒక్కత్తే బయలుదేరింది! ఏవో ఊహలు...!

బయటంతా చీకటి! రఘునాధరావు దొడ్డి తలుపుతీశాడు. కెవ్వుమని కేకేసిందామె...! "హాఁ... అరవకు!" అన్నాడతను. మాసిన గడ్డం, చినిగిన కోటు ఆమెని భయపెట్టాయి.

రఘునాధరావు నగలమీద చెయ్యివేశాడు. ఆమె మొండిచేసింది. గట్టిగా చెయ్యి కొరికింది. అతన్ని అపార్థంచేసుకుంది. రఘునాధరావు చేతికండవూడింది... రక్తం!

"ఆ..." నొక్కి అరిచిందామె! బలం పూర్తిగా ఆమెపీక నులిమేశాడతను...! గబగబా కొన్ని నగలు తీసుకొని ఓస్టేషన్‌లో దిగిపోయాడు.

మర్నాడే పేపర్లోపడింది "రైలు పెట్టెలో స్త్రీ శవం" అని. అంతే!...

రఘునాధరావు పిచ్చోడయ్యాడు. ఆఖరికి తన భార్య, కూతురు, కొడుకు చెప్పిన మాటలను ఉచ్చరిస్తూ తిరుగుతున్నాడు. అతని మాటలోని అర్థం యెవరికీ తెలియదు. పిచ్చివాడంటూ హేళనచేస్తున్నది పిచ్చిలోకం.

31,000 టాన్సిల్సు కేసులకుపైగా నయము చేయబడినవి

# Tonsillitis? Operation will ruin her voice




Available at all chemists or write direct to

Surgical removal of the 'Tonsils' has often spoiled the sweetness of the voice. Try this safe cure which won't affect the voice.

'Tonsinol' pills taken internally and throat painted with the special 'Tonsinol' solution cures the enlarged and septic tonsils permanently. No relapses. Many doctors have acclaimed it as the most radical treatment.

Try 'Tonsinol' before you resort to surgical operation.

**TONSINOL**

**CURES ENLARGED AND SEPTIC TONSILS WITHOUT OPERATION.**

40 days' course Rs. 9/-
20 days' course Rs. 5/-

**TONSINOL LABORATORY**
53, Govindappa Naick St., G. T. Madras 1.

అన్ని మందుల షాపులోను దొరకును

SISTA'S

డాక్టర్ డి. అప్పారావు, ఎల్. ఐ. ఎమ్. (రిజిస్టర్డు.)
టాన్సినాల్ లేబరేటరీ
53, గోవిందప్ప నాయక్ వీధి, మదరాసు-1.

20 సవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

టాన్సినాల్

గొంతు కడలను ఆపరేషన్ లేకయే శాశ్వతముగా మాన్పును.

40 రోజులకు 9-0-0
20 రోజులకు 5-0-0

నాష్ట్రినాల్

ముక్కులో కండలు మొదలైన వ్యాధులను ఆపరేషను లేకుడ నయము చేయును.

పెద్ద బుడ్డి 4-8-0
చిన్న బుడ్డి 2-8-0

వి. పి. చార్జీ వేరు ఆర్డరుతో అర్ధసొమ్ము అడ్వాన్సుగా పంపాలి.